1. **గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షణ్ - 2018 సంబంధించినవి సరైనవి గుర్తించండి?**

a) ఆంధ్రప్రదేశ్ 5వ స్థానం లో నిల్చింది

b) హర్యానా, ఛత్తీస్ ఘడ్ లు మొదటి రెండు స్థానాలు పొందాయి

c) హర్యానా, గుజరాత్ లు మొదటి రెండు స్థానాలు పొందాయి

d) ఆంధ్రప్రదేశ్ 6వ స్థానం లో నిల్చింది

(A) a, c　　(B) c, d

(C) a, b　　(D) d only

[Ans: b]

**వివరణ:** గ్రామీణ స్వచ్ఛ సర్వేక్షక్ - 2018 లో స్థానాలలో హర్యానా, గుజరాత్, రాజస్థాన్, చండీఘర్, హిమాచల్ ప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్

2. **ఈ క్రింది వాక్యాలను పరిశీలింపుము?**

1) రాజ్యాంగంలో 3వ భాగం, 4వ భాగం, 4A భాగం J & K రాష్ట్రానికి సవరణలతో వర్తిస్తాయి.

2) అక్టోబర్ 2009 లో కేంద్ర ప్రభుత్వం ప్రముఖ జర్నలిస్ట్ దిలీప్ పడ్గా వంకర్ అధ్యక్షతన J & K కి సంబంధించి మధ్యవర్తుల బృందను నియమించింది.

పైన తెలిపిన వాటిలో సరి అయినవి?

(A) 1 సరి అయినది　　(B) 2 సరి అయినది

(C) 1, 2 సరి అయినది　　(D) 1, 2 సరి అయినవి కావు

[Ans: d]

**వివరణ:** - రాజ్యాంగంలోని 3వ భాగం కొన్ని సవరణలతో J & K రాష్ట్రానికి వర్తించును. కాని 4వ భాగం, 4A భాగం J & K రాష్ట్రానికి వర్తించవు.- అక్టోబర్ 2010న మధ్యవర్తుల బృందను నియమించడం జరిగింది.

3. **ఈ క్రింది వాటిలో సరి అయినవి గుర్తించండి?**

a. రాజ్యాంగ సమీక్ష కమిషన్ ను జస్టిస్ మానేపల్లి నారాయణరావు వెంకటచలయ్య కమిషన్ అంటారు.

b. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజ్యాంగ సమీక్ష, సవరణలు గురించి అధ్యయనం చేయడానికి రాజ్యాంగ సమీక్ష కమిషన్ ఏర్పరిచింది.

c. ప్రకరణ 19 (1) లో ప్రెస్, మీడియా స్వేచ్ఛను జతచేయాలని సిఫార్సు చేసింది.

(A) a మాత్రమే　　(B) b మాత్రమే

(C) a, c　　(D) b, c

[Ans: c]

**వివరణ:** అటల్ బిహారి వాజ్ పేయ్ ప్రభుత్వం 2000 సం,, లు ఫిబ్రవరి 22న ఏర్పరిచింది.

4. **తాంతీయాతోపే గురించి సరి అయినవి గుర్తించండి?**

a) ఈయన నానాసాహెబ్ కు 1857 తిరుగుబాటులో సహకరించాడు.

b) ఈయన అసలు పేరు రామచంద్ర పాండు రంగ

c) ఈయన బర్మాకు పారిపోయాడు.

d) లక్నోలో హజ్రత్ మహల్ కు యుద్ధంలో సహకారం అందించారు.

(A) a, c　　(B) b, d

(C) b, c, d　　(D) a, b

www.vyoma.net

[Ans: d]

**వివరణ:** తాంతీయాతోపే బర్మా కు పారి పోలేదు. ఉరితీయబడ్డాడు. ఝాన్సీకి యుద్ధంలో సహకారం అందించాడు.

5. **ఈ క్రింది వాటిలో సరి అయినవి గుర్తించండి:**

a. 5700 కిలోమీటర్ల భారత తీర ప్రాంతానికి విపత్తులను పొంచి ఉంది.

b. ఆసియా విపత్తు సంసిద్ధత కేంద్రం (Asian disaster Prepared ness Centre) జకార్తాలో ఉంది.

c. "డిసాస్టర్" అనే పదం జపాన్ భాష నుండి తీసుకున్నారు.

d. జాతీయ విపత్తు నిర్వాహణ కేంద్రం చెన్నైలో ఉంది.

**(A)** a, c **(B)** Only a

**(C)** c, d **(D)** b, c

[Ans: b]

**వివరణ:** b – ఆసియా విపత్తు సంసిద్ధత కేంద్రం – బ్యాంకాక్ (Bangkok)లో ఉంది.

c – డిజాస్టర్ అనే పదం ఫ్రెంచి భాష నుండి వచ్చింది.

– జాతీయ విపత్తు నిర్వాహణ కేంద్రం న్యూఢిల్లీలో ఉంది.

6. **ఈ క్రింది వాటిలో భూకంపాల గురించి సరి అయినవి గుర్తించండి:**

a. భారతదేశంలో 70% భూభాగానికి భూకంప ప్రమాదం పొంచి ఉంది.

b. భూకంపం ఉద్భవించే ప్రాంతాన్ని ఎపిసెంటర్ అంటారు.

c. భారతదేశంలో భూకంప జోన్ లను 2, 3, 4, 5 లుగా విభజించారు.

d. భూకంపాలు అంశం కేంద్ర భూ విజ్ఞాన శాస్త్ర (Ministers Earth Sciences) క్రింద ఉంటాయి

**(A)** a, b, d **(B)** a, d

**(C)** c, d **(D)** c, b, d

[Ans: c]

**వివరణ:** భారతదేశంలో 59% భూభాగానికి భూకంపాలు వచ్చే అవకాశం ఉంది.

భూకంపం ప్రారంభమయ్యే ప్రాంతాన్ని ఫోకస్ అంటారు. భూపంకాల పర్యవేక్షణ, అంచనా కేంద్ర భూ విజ్ఞానశాస్త్ర మంత్రిత్వ శాఖ క్రింద ఉంటుంది

7. **శాతవాహనుల కాలం నాటి పన్ను, మరియు చెల్లింపు పద్ధతిని జతపరుచుము?**

A. భాగ 1) వృత్తి సంఘాల వారు చెల్లించు పన్ను.

B. కర 2) కూరగాయల, తోటలపై విధించే పన్ను.

C. కారుకర 3) నీటి తెరువా పన్ను.

D. శుల్క 4) యజ్ఞ యాగాదుల సమయంలో రాజు ప్రజలపై విధించే పన్ను.

E. బలి 5) పండిన పంటలో 1/6వ వంతు లేదా 18%

**(A)** A-3, B-1, C-2, D-4, E-5

**(B)** A-5, B-2, C-1, D-3, E-4

**(C)** A-5, B-3, C-2, D-4, E-1

**(D)** A-4, B-1, C-3, D-2, E-4

[Ans: b]

www.vyoma.net

8. **సరైన అంశాలను గుర్తించుము**

a) ఇక్ష్వాకులలో వీరపురుషదత్తుని కాలంలో బౌద్ధమతం ఉచ్ఛస్థితిలో వుంది.

b) ఇక్ష్వాక రాణిమణులు పోటీపడి బౌద్ధమత సంస్థలకు దానధర్మాలు చేశారు.

c) రుద్రపురుషదత్తుడు మహాచైత్యం పునరుద్ధరించి అయక స్తంబాలునిలిపారు

d) దేవికొండ బలిసిరి మహిశాసకులకై ఒక విహారం నిర్మించింది

**(A)** a,b,c లు సరైనవి **(B)** b,c,dలు సరైనవి

**(C)** a,b,d లు సరైనవి **(D)** పైవన్ని సరైనవి

[Ans: c]

9. **శ్రీ కృష్ణదేవరాయలుకి సంబంధించి క్రింది వానిలో సరి అయినది గుర్తించుము?**

1) ఇతను రాజ్యానికి వచ్చిన విధానం గురించి డోమింగ్ పేస్ తెలియజేసారు.

2) హంపి శిలా శాసనం, శ్రీ కృష్ణ దేవరాయలు గుణగణాలను, విశిష్టతలను వివరిస్తుంది.

**(A)** 1 only **(B)** 2 only

**(C)** Both 1 and 2 ( D) Neither 1 Nor 2

[Ans: b]

**వివరణ:** -శ్రీ కృష్ణదేవరాయలు యొక్క భౌతిక స్వరూపం గూర్చి వివరించినవారు: డోమింగో పేస్.

- ఇతను రాజ్యానికి వచ్చిన విధానం గురించి తెలియజేసేవారు: న్యూనిజ్

10. **సరైన అంశాలను గుర్తించుము**

a) బౌద్ధగ్రంధ్రమైన "సుత్తినిపాతలో బావరి అనే బ్రాహ్మణ వృత్తాంతం వుంది

b) కోసల రాజు కులగురువైన బావరి దక్షిణదేశానికి వచ్చి విజయపురిలో ఆశ్రయం నిర్మించుకొని విద్యాబోధన చేశారు

c) కళింగ మొదలైన దూర ప్రాంతాలకు సైతం బావరి కీర్తి వ్యాపించింది

d) బావరి బుద్ధుని సమకాలికుడు

**(A)** a,b,c లు సరైనవి **(B)** a,c,d లు సరైనవి

**(C)** b,c,d లు సరైనవి **(D)** పైవన్ని సరైనవి

[Ans: b]

11. **జతపరుచుము:**

1) తెలుగు భాష లిఖిత స్థాయికి చెందినట్లు తెలిపే శాసనం A) అమరావతి శాసనం

2) మొదటి పూర్తి తొలి తెలుగు వచన శాసనం B) చేజెర్ల శాసనం

3) సగానికి పైగా తెలుగు పదాలతో కూడి ఉన్న శాసనం C) విప్పర్ల శాసనం

4) మొదటి తెలుగు పదం - 'నాగబు' వున్న శాసనం D) కొరవి శాసనం

**(A)** 1-C, 2-D, 3-A, 4-B **(B)** 1-B, 2-D, 3-C, 4-A

**(C)** 1-D, 2-A, 3-B, 4-C **(D)** 1-D, 2-C, 3-B, 4-A

[Ans: d]

12. **ఈ క్రింద తెలిపిన ఎవరిని "శివ కవిత్రయం"గా పిలుస్తారు?**

1) నన్నెచోడుడు

2) మంచెన

3) పాల్కురికి సోమనాథుడు

4) పావులూరి మల్లన

www.vyoma.net

5) మల్లికార్జున పండితుడు

(A) 1, 2, 5 (B) 1, 3, 5

(C) 2, 3, 4 (D) 1, 4, 5

[Ans: b]

**వివరణ:** నన్నెచోడుడు, మల్లికార్జున పండితుడు, పాల్కురికి సోమన 'శివ కవిత్రయం'గా నిలిచారు. వీర శైవ మతాన్ని, దేశీ సాహిత్యాన్ని అక్షరీకరించారు. క్రీ.శ.1000 నుంచి 1600 వరకు 'కవిత్రయ భాషాయుగం'గా వర్గీకరించారు.

13. **కేంద్ర-రాష్ట్ర సంబంధాల అధ్యయనానికి నియమించిన సర్కారియా కమీషన్ కు సంబంధించి సరి అయినది?**

1) సర్కారియా కమిషన్ నందు మొత్తం 5 మంది సభ్యులు కలరు.

2) జాతీయాభివృద్ధి మండలిని పునర్నిర్మించి జాతీయ ఆర్థిక అభివృద్ధి మండలిగా మార్చాలి అని సిఫారసు చేసింది.

3) అవశిష్ట అధికారాలు రాష్ట్రాలకు ఇవ్వాలి అని సిఫారసు చేసింది.

4) రేడియో, టెలివిజన్ ల కార్యకలాపాల వికేంద్రీకరణ చెయ్యాలి అని సిఫారసు చేసింది.

(A) 1 & 2 (B) 2 & 3

(C) 2 & 4 (D) All are correct

[Ans: c]

**వివరణ:** i) సర్కారియా కమిషన్ త్రిసభ్య కమిషన్

ii) అవశిష్ట అధికారాలు రాష్ట్రాలకు ఇవ్వాలని సిఫారసు చేసింది. - రాజమన్నార్ కమిటీ.

14. **ఈ క్రింది వానిలో భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలు ఏవి?**

**1) ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థ**

2) రాష్ట్రాలు అవిచ్ఛిన్నమైనవి కావు

3) స్వతంత్ర న్యాయశాఖ

4) సమగ్రత న్యాయశాఖ

5) ద్వివిధ శాసన సభ

6) సమగ్ర ఆడిట్ యంత్రాంగం

7) రాజ్యాంగ ఔన్నత్యం

(A) 1, 2, 4, 5, 6 only (B) 1, 3, 4, 5, 6, 7 only

(C) 1, 3, 5, 7 only (D) 3, 4, 5, 6 only

[Ans: c]

**వివరణ:** భారత రాజ్యాంగంలోని సమాఖ్య లక్షణాలు:

1) ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థ

2) లిఖిత రాజ్యాంగం

3) అధికార విభజన

4) రాజ్యాంగ ఔన్నత్యం

5) దృఢ రాజ్యాంగం

6) స్వతంత్ర న్యాయశాఖ

7)ద్వివిధ శాసన సభ

భారత రాజ్యాంగంలోని ఏక కేంద్ర లక్షణాలు:

1) బలమైన కేంద్రం

2) రాష్ట్రాలు అవిచ్ఛిన్నమైనవి కావు.

3) ఏక రాజ్యాంగం

www.vyoma.net

4) రాజ్యాంగ అదృఢత్వం

5) రాష్ట్రాల ప్రాతినిధ్యంలో సమానత్వం లేదు (రాజ్య సభలో)

6) అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాలు

7) ఇక పౌరసత్వం

8) సమగ్రత న్యాయశాఖ

9) అఖిల - భారత సర్వీసులు

10) సమగ్ర ఆడిట్ యంత్రాంగం

11) రాష్ట్ర జాబితాపై పార్లమెంట్ అధికారం

12) గవర్నర్ నియామకం

13) సమగ్రమైన ఎన్నికల యంత్రాంగం

14) రాష్ట్ర బిల్లులపై వీటో

**15. ఈ క్రింది వాటిని జతపరుచుము?**

| పట్టణం | నది |
|---|---|
| a) అజ్మీర్ | 1) సరయు |
| b) అయోధ్య | 2) లూనీ |
| c) రూర్కెలా | 3) బ్రాహ్మణి |
| d) మొరాదాబాద్ | 4) రామ్ గంగ |

(A) a-2, b-1, c-3, d-4 (B) a-4, b-1, c-2, d-4

(C) a-3, b-4, c-2, d-1 (D) a-1, b-2, c-3, d-4

[Ans: a]

**16. 1955 భారత పౌరసత్వ చట్టం ప్రకారం, పౌరసత్వం రద్దు అయ్యే పద్ధతులను గుర్తించండి?**

1) ఒక భారతీయ పౌరుడు విదేశీ పౌరసత్వం పొందాలనుకుంటే భారత పౌరసత్వం స్వచ్ఛందగా వదులుకోవాలి.

2) దేశ సాధారణ పౌరుడు అయి ఉండి, 10 సంవత్సరాలపాటు విదేశాలలో వరుసగా నివసించి ఉంటె పౌరసత్వం రద్దు అవుతుంది.

3) ఒక వ్యక్తి భారత పౌరసత్వం పొందిన 5 సంవత్సరాలలోపు, ఏదేశంలోనైనా 3 సంవత్సరాలు శిక్షను అనుభవించి ఉంటే పౌరసత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయవచ్చు.

(A) 1, 3 (B) 2, 3

(C) only 1 (D) only 3

[Ans: c]

**వివరణ:** 2 - 7 సంవత్సరాలపాటు విదేశాలలో నివసించి ఉంటె పౌరసత్వం రద్దు అవుతుంది.

3 - 5సంవత్సరాల లోపు 2 సంవత్సరాల శిక్షను అనుభవించి ఉంటే పౌరసత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయవచ్చు.

**17. జమ్మూ & కాశ్మీర్ గల ప్రత్యేక అధికారాలకు సంబంధించి సరికానివి గుర్తించండి.**

1) జమ్మూ & కాశ్మీర్ కు సంబంధించి, ఉమ్మడి జాబితా, అవశిష్ట అంశాలపై పార్లమెంట్ చట్టాలు చేయలేదు.

2) రాజ్యాంగంలోని 4వ భాగం, ప్రకరణ 51 (A) భాగం జమ్మూ & కాశ్మీర్ కు వర్తించవు.

3) ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని చాలా ప్రత్యేకమయిన పరిస్థితిల్లో మాత్రమే, మంత్రిమండలి

www.vyoma.net

సలహామేరకు విధించగలడు

(A) 1, 3 (B) 2, 3

(C) 1, 2, 3 (D) 1, 2

[Ans: a]

**వివరణ:** 1 – కేంద్ర జాబితాలోని అన్ని అంశాలపై, ఉమ్మడి జాబితాలోని చాలా అంశాలపై పార్లమెంట్ శాసనాలు చేయగలడు. అవశిష్ట అధికారాలు జమ్మూ & కాశ్మీర్ రాష్ట్రానికి చెందుతాయి.

3 – ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధించలేడు.

18. **ఇటీవల కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన వ్యవసాయ ఎగుమతి విధానం – 2018కి సంబంధించి సరి అయినవి గుర్తించండి?**

a) 2022 నాటికీ ప్రస్తుతమున్న 2.21 లక్షల కోట్ల ఎగుమతులను, 4.25 లక్షల కోట్లకు పెంచాలని లక్ష్యం.

b) టీ, కాఫీ, బియ్యం వంటి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్ని పెంచడం.

c) రాష్ట్రాల స్థాయిలో మానిటరింగ్ ఫ్రేమ్ వర్క్ ను ఏర్పాటు చేయనున్నారు.

d) సేంద్రియ, శుద్ధిచేసిన ఉత్పత్తులపై అన్ని రకాల ఎగుమతి ఆంక్షల్ని తొలగించడం.

(A) b, c, d (B) a, b, d

(C) b, d (D) a, b, c, d

[Ans: b]

**వివరణ:** c – కేంద్రం స్థాయిలో మానిటరింగ్ ఫ్రేమ్ వర్క్ ఏర్పాటు చేయనున్నారు.

19. **భూగరిష్ఠ పరిమితి చట్టం, 1973 గురించి సరిఅయినవి గుర్తించండి?**

a. ఈ చట్టం ప్రకారం, 5గురు సభ్యులున్న కుటుంబాన్ని ఒక యూనిట్ గా భావించడం జరుగుతుంది. ఆ కుటుంబంలో భార్య, భర్త, ముగ్గురు మైనర్ లతో కూడా ఉంటుంది.

b. మేజర్ అయి ఉండి, వివాహితులైన వారికీ ప్రత్యేక కుటుంబంగా పరిగణిస్తారు.

c. 5గురు మించిన కుటుంబం ఒక్కొక్క సభ్యునికి 1/5 వ వంతు గరిష్ఠ పరిమితి పెంచవచ్చు. కానీ అది కుటుంబ కమతానికి 3 రేట్లు మించకూడదు.

d) ఈ చట్టం ప్రకారం మాగాణి భూములను 6 తరగతులుగా, మెట్ట భూములను 5 తరగతులుగా విభజించారు [Ans: c]

(A) a, c, d (B) a, b, c

(C) a, d (D) a, b, c, d

[Ans: b]

**వివరణ:** b – మేజరు అయిన కుమారులు, కుమార్తెలను వివాహితులా, అవివివాహితులా అనే దాని సంబంధం లేకుండా ప్రత్యేక కుటుంబంగా లెక్కగడతారు.

c – కుటుంబ కమతానికి రెండు రేట్లు మించరాదు.

www.vyoma.net

20. **పశ్చిమ పవనాల గురించి సరిఅయినవి గుర్తించండి?**

a) 35° - 65° ల ఉత్తర, దక్షిణ అంశాల మధ్య ఉప ఆయన రేఖ అల్ప పీడన ప్రాంతం నుండి ఉప ధ్రువ అధిక పీడనం ప్రాంతం వైపు వీచు పవనాలు పశ్చిమ పవనాలు

b) ఉత్తరార్ధ గోళంలో ఈశాన్యం వైపు, దక్షిణార్ధగోళంలో ఆగ్నేయం వైపు విస్తాయి

c) పశ్చిమ పవనాలు, వ్యాపార పవనాలకు వ్యతిరేక దిశలో విస్తుంటాయి

**(A)** b, c **(B)** b మాత్రమే

**(C)** c మాత్రమే **(D)** a, b, c

[Ans: b]

**వివరణ:** a - 35° - 65° ల ఉత్తర, దక్షిణ అంశాల మధ్య ఉప ఆయన రేఖ అధిక పీడన ప్రాంతం నుండి ఉప ధ్రువ అల్ప పీడనం ప్రాంతం వైపు వీచు పవనాలు పశ్చిమ పవనాలు

**c.** పశ్చిమ పవనాలు వ్యాపార పవనాలకు వ్యతిరేక దిశలో వీస్తుంటాయి.

21. **గాంధీ దక్షిణాఫ్రికా జీవితం గురించి సరి అయినవి గుర్తించండి?**

a) బోయర్స్ యుద్ధకాలంలో పోరాటాన్ని ఆపి, వైద్య సేవా కార్యక్రమంలో పాల్గొన్నందుకు ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి, సత్కరించింది.

b) సత్యాగ్రహ అనే పత్రికను స్థాపించారు .

c) టాల్ స్టాయ్ యొక్క 'దైవరాజ్యం నీలోనే ఉంది' అనే పుస్తకం ప్రభావం గాంధీపై ఉంది.

d) దక్షిణాఫ్రికా ఫీనిక్స్ ఫార్మ్, టాల్ స్టాయ్ ఫార్మ్ లను నెలకొల్పాడు.

**(A)** b, c, d **(B)** a, b, c

**(C)** a, c, d **(D)** పైవన్నీ

[Ans: c]

**వివరణ:** ఇండియన్ ఒపీనియన్ అనే పత్రిక ప్రచురించారు. సత్యాగ్రహం అనే పోరాట విధానాన్ని ఈ కాలంలోనే అమలు చేశాడు.

www.vyoma.net

22. **ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం జాతీయ హరిత ట్రిబ్యునల్ కేసు (NGT) గురించి సరిఅయినవి గుర్తించండి?**

a) అమరావతి తాగునీటి అవసరాలకు కృష్ణా నది ఆధారం కావున వాడిన నీరు, మురుగునీరు నదిలోకి మళ్ళ కుండా ఏర్పాటు చేయాలని NGT తీర్పు ఇచ్చింది.

b) రాజధాని నిర్మాణంలో 500 చ.కి.మీ . పరిధిలో చేపట్టే నిర్మాణాలను ఖచ్చితంగా ఫ్లైయాష్ తో తయారు చేసిన ఇటుకలనే వాడాలని తీర్పు ఇచ్చింది.

c) ఈ ప్రాంతంలోని పరిశ్రమలు విద్యుత్, మిగితా అవసరాలకు సోలార్ ప్యానల్ నే ఉపయోగించాలి అని తీర్పు ఇచ్చింది.

**(A)** a, b **(B)** b, c

**(C)** a, c **(D)** a, b, c

[Ans: c]

**వివరణ:** b - రాజధాని నిర్మాణంలో 217 చ.కి.మీ . పరిధిలో చేపట్టే నిర్మాణాలను ఖచ్చితంగా ఫ్లైయాష్ తో తయారు చేసిన ఇటుకలనే వాడాలని తీర్పు ఇచ్చింది.

23. బ్యాంకింగ్ రంగంపై అధ్యయనం కొరకు నియమించిన నరసింహం - I, నరసింహం - II కమిటీ చేసిన సిఫార్సుల్లో సరికానివి గుర్తించండి?

a. బ్యాంకుల జాతీయకరణ చేపట్టాలి.

b. బ్యాంకుల విలీనం ద్వారా పెద్ద బ్యాంకులు ఏర్పాటు చేయాలి.

c. ప్రాధాన్యత రంగాలకు ఇచ్చే రుణాలను 10% కి తగ్గించాలి.

d. CRR 3-5 మధ్య, SLR 25% కి దశల వారిగా తగ్గించాలి.

(A) a, c, d (B) a, b, c

(C) a, b (D) c, d

[Ans: c]

**వివరణ:** a - బ్యాంకుల జాతీయకరణ ఉండరాదు. విదేశీ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. బ్యాంకుల విలీనం రద్దు చేయాలి.

నరసింహం - I - 1991, నరసింహం - II — 1997

24. పబ్లిక్ బిల్, ప్రైవేటు బిల్లుకు సంబంధించి సరి అయినవి గుర్తించండి?

1) పబ్లిక్ బిల్లు ప్రవేశపెట్టాలంటే ఏడు రోజుల ముందు నోటీసు ఇవ్వాలి.

2) ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టడానికి ఎలాంటి ముందస్తు నోటీసు అవసరం లేదు.

3) ప్రైవేటు బిల్లు ఆమోదం పొందకపోతే ప్రభుత్వం రాజీనామా చేయనవసరం లేదు.

4) ప్రైవేటు బిల్లు ప్రభుత్వ విధానాలను ప్రతిబింబిస్తుంది.

(A) 1, 3, 4 (B) 1, 3

(C) 2, 3 (D) 1, 2, 3, 4

[Ans: b]

**వివరణ:** 2 - 1 నెలకు ముందస్తు నోటీసు ఇవ్వాలి.

4 - పబ్లిక్ బిల్లు ప్రభుత్వ విధానాలను ప్రతిబింబిస్తుంది.

25. ఆహారపు గొలుసుల ప్రాముఖ్యతను గుర్తించండి?

a) ఆవరణ వ్యవస్థల్లో ఖనిజ పోషకాల పునరుత్పత్తిలో పాత్ర వహిస్తాయి.

b) జనాభా పరిమాణాన్ని పెంచి, ప్రకృతి సమతుల్యతను కాపాడుతాయి.

c) ఒక పోషక స్థాయి నుండి మరొక పోషక స్థాయికి శక్తి బదిలీ విధానాన్ని తెలుపుతాయి.

d) భిన్న పోషక స్థాయిల్లో జీవుల యొక్క ఆహారపు అలవాట్లను తెలుపుతుంది.

(A) a, b, c (B) b, c

(C) a, c, d (D) b, c, d

[Ans: c]

**వివరణ:** జనాభా పరిమాణాన్ని నియంత్రిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడుతాయి. ఆయా జాతి జీవుల యొక్క పోషక స్థాయిలను తెలియజేస్తుంది.

www.vyoma.net

26. **ఇటీవల ప్రయోగించిన PSLV – C 43 గురించి సరి అయినది గుర్తించండి?**

a) హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ శాటిలైట్ (HYSIS) ను ప్రయోగించారు.

b) దీని ద్వారా 8 దేశాలకు చెందిన 30 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రవేశపెట్టారు.

c) మొత్తంగా PSLV – C 43 ద్వారా 35 ఉపగ్రహాలను ప్రవేశపెట్టారు.

**(A)** b, c **(B)** a, c

**(C)** a, b, c **(D)** a, b

[Ans: d]

**వివరణ:** c – PSLV – C 43 ద్వారా HYSIS + 30 విదేశీ ఉపగ్రహాలు = 31 ఉపగ్రహాలు.

ఎత్తు – 44 meters, బరువు – 320 టన్నులు. వర్క్ హార్స్ గా పిలుస్తారు. చివరి దశ అత్యంత కీలకం.

27. **క్యోటో ప్రోటోకాల్ లో పొందుపరిచిన క్లీన్ డెవెలప్ మెంట్ మెకానిజమ్ గురించి సరి అయినవి గుర్తించండి?**

a) అనెక్స్ – 2 దేశాలు తమ ఉద్గారాలను తగ్గించలేనపుడు అభివృద్ధి చెందుతున్న దేశాలలో గ్రీన్ ప్రాజెక్ట్ లకు నిధులు సమకూర్చాలి.

b) ఒక కార్బన్ క్రెడిట్, ఒక టన్ను కార్బన్ డైఆక్సైడ్ కు సమానం.

c) జర్మనీ లోని క్లీన్ డెవలప్ మెంట్ మెకానిజమ్ ఎగ్జిక్యూటివ్ బోర్డును ఏర్పాటు చేశారు.

**(A)** b, a **(B)** a, b, c

**(C)** b, c **(D)** only c

[Ans: c]

**వివరణ:** a – అనెక్స్ – 1 దేశాలు తమ ఉద్గారాలను తగ్గించలేనపుడు అవి అభివృద్ధి చెందుతున్న దేశాలలో గ్రీన్ ప్రాజెక్ట్ లు అంటే అడవుల పెంపకం, వ్యర్థాల నిర్వాహణ, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి నిధులు సమకూర్చాలి. ఈ ప్రాజెక్ట్ లు తగ్గించే ప్రతి టన్ను కార్బన్ డయాక్సైడ్ విలువను అనెక్స్ – 1 దేశాల నుండి సంపాదిస్తాయి. అనెక్స్ – 1 దేశాలు కార్బన్ క్రెడిట్ ల రూపంలో పెనాల్టీలను చెల్లిస్తాయి.

28. **ఈ క్రింది వ్యక్తులను, ఇటీవలి నియామకాలను జతపరుచుము:**

a) కాకనూరు నాగరాజు

b) గుంటూరు నాగేశ్వరావు

c) కృష్ణమూర్తి సుబ్రమణ్యన్

d ) అరవింద్ సక్సేనా

e) బొల్లింపల్లి మేఘన

1) కేంద్ర ప్రభుత్వ ప్రధాని ఆర్థిక సలహాదారు

2) UNO, ఇండియన్ పర్మనెంట్ మిషన్ డిప్యూటీ చీఫ్

3) అణుశక్తి నియంత్రణ మండలి ఛైర్మన్

4) ఫోర్బ్స్ అండర్ 30 శాస్త్రవేత్త విభాగంలో చోటు

5) UPSC ఛైర్మన్

**(A)** a-2, b-3, c-1, d-5, e-4

www.vyoma.net

(B) a-1, b-4, c-3, d-2, e-5

(C) a-5, b-2, c-3, d-1, e-4

(D) a-4, b-1, c-5, d-2, e-3

[Ans: a]

29. **ఇటీవల లోక్ సభ ఆమోదించిన గర్భాన్ని అద్దెకు ఇచ్చే వారికి గల నియమాలను గుర్తించండి?**

a) సరోగసి ప్రక్రియ ద్వారా లబ్ధి పొందాలనుకుంటున్న దంపతుల సన్నిహిత బంధువు అయి ఉండాలి.

b) గర్భం అద్దె ఇచ్చినందుకు వైద్యఖర్చులు, 10 లక్షల నగదు వరకు మాత్రమే తీసుకోవాలి.

c) జీవితంలో కేవలం 2 సార్లు మాత్రమే ఈ ప్రక్రియకు అంగీకరించాలి.

d) వివాహితురాలై కనీసం ఒక బిడ్డకు జన్మనిచ్చి ఉండాలి.

(A) b, c　　(B) a, b, c, d

(C) a, b　　(D) a, d

[Ans: d]

**వివరణ:** b - గర్భం అద్దెకు ఇచ్చేందుకు వైద్య ఖర్చులు మినహా, ఇంకా రేటు వంటి ప్రతిఫలము తీసుకోరాదు.

c - జీవితంలో కేవలం ఒక్కసారే ఈ ప్రక్రియకు అంగీకరించాలి. అద్దె గర్భం ద్వారా పుట్టిన బిడ్డ దంపతులు కన్నా బిడ్డగా గుర్తింపు పొందుతుంది.

30. **2018 డిసెంబర్ లో లోక్ సభ ప్రవేశపెట్టిన ఈ ట్రిపుల్ తలాక్ బిల్లు గురించి సరికానివి గుర్తించండి?**

a. ఈ కేసుల్లో సదరు భర్తకు 7 సంవత్సరాల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

b. ఇది నాన్ బెయిల్ లేబుల్ నేరంగా పరిగణిస్తారు. విచారణ ప్రారంభించడానికి ముందే నిందితులు బెయిల్ కోసం మేజిస్ట్రేట్ ను సంప్రదించలేరు.

c. ఈ కేసు క్రింద బాధితురాలు తరపున ఇరుగు పొరుగు వారు ఎవరైనా పిర్యాదు చేయవచ్చు.

(A) a, b　　(B) b, c

(C) a, b, c　　(D) పై వన్నీ సరిఅయినవి

[Ans: b]

**వివరణ:** b - ట్రిపుల్ తలాక్ ను నాన్ బెయిల్ లేబుల్ నేరంగా పేర్కొంటారు. విచారణ ప్రారంభించడానికి ముందే నిందితులు బెయిల్ కోసం మేజిస్ట్రేట్ ను సంప్రదించే అవకాశం ఉంది.

c) బాధితురాలు (భార్య) ఆమె రక్త సంబంధీకులు వివాహం ద్వారా బంధువు అయిన వారిలో ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు మాత్రమే పోలీసులు FIR ను నమోదు చేస్తారు. ఇరుగు పొరుగు వారు ఇతరులు ఫిర్యాదు చేయలేరు.

31. **ఇటీవల వార్తల్లో ఉన్న చాంగే - 4 దేనికి సంబంధించినది?**

(A) కాస్మిక్ కారణాలను పసిగట్టే టెలిస్కోప్

(B) తొలి దేశీ ఎలక్ట్రానిక్ చిప్

www.vyoma.net

(C) చంద్రుడికి రెండో పక్క దిగిన చైనా వ్యోమనౌక

(D) చైనా తయారు చేసిన హైపర్ సోనిక్ డ్రోన్

[Ans: c]

**వివరణ:** ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా చంద్రుడి అవతలి భాగంలో చైనా వ్యోమ నౌకను దించింది. చాంగే - 4 అనే ఈ రోబోటిక్ యంత్రం ఇప్పటి వరకు పెద్దగా శోధించని ఆ ప్రదేశానికి సంబంధించిన ఫోటోలను చాలా దగ్గరి నుండి అందించింది.

32. **అంతర్జాతీయ అవినీతి సూచీ కి సంబంధించి సరి అయినవి గుర్తించండి?**

a) డెన్మార్క్ దేశంలో ప్రపంచంలో అత్యంత అవినీతి రహిత దేశం.

b) చివరిస్థానంలో సిరియా దేశం ఉంది.

c) ట్రాన్సపరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ ఈ నివేదికను విడుదల చేస్తుంది.

d) భారత ర్యాంక్ - 78.

(A) a, b (B) a, c

(C) a, c, d (D) a, b, c

[Ans: c]

**వివరణ:** b - చివరిస్థానం సోమాలియా

33. **ఇటీవల ప్రధాని ప్రారంభించిన ప్రధానమంత్రి శ్రమ్ యోగి మంధన్ స్కీం గురించి సరి అయినవి గుర్తించండి:**

a) నెలకు 15,000 రూ. లోపు సంపాదించే సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఇది వర్తిస్తుంది.

b) ప్రతి నెల వంద రూపాయలు చెల్లించడం ద్వారా 60 సం. వయస్సు నుండి నెలకు 3,000 రూ. పెన్షన్ ను అందిస్తారు.

c) ఈ పథకం 10 కోట్ల మంది కార్మికులకు ఉపయోగకరం.

(A) a, c (B) b, c

(C) a, b (D) a, b, c

[Ans: b]

**వివరణ:** a - కేవలం అసంఘటిత రంగంలోని కార్మికులకు 18సం. వయస్సు వారు నెలకు 55రూ. చెల్లించవచ్చు. 500 కోట్లు కేటాయించింది.

34. **ఈ క్రింది వాటిలో సరి అయినవి గుర్తించండి?**

a) ప్రపంచంలో అతిపెద్ద LPG దిగుమతి దారు జపాన్

b) భారతదేశంలో రెండవ అతిపెద్ద LPG వినియోగ దారు మరియు దిగుమతి దారు.

c) భారతదేశానికి LPG ముఖ్యంగా ఖతార్, సౌదీ అరేబియా, UAE నుండి దిగుమతి అవుతుంది.

d) భారత్ లో LPG డిమాండ్ 2014 - 2025 వరకు 34% వరకు పెరిగింది.

(A) b, c (B) c, d

(C) b, c, d (D) పైవన్నీ

www.vyoma.net

[Ans: c]

**వివరణ:** a – LPG అతిపెద్ద దిగుమతి దారు చైనా. జపాన్ స్థానంలో ఇటీవల భారత్ వచ్చింది. 12.5% దిగుమతులు పెరిగాయి. (గత 5 సంవత్సరాలల్లో 12 million metric tons).

35. **ఓజోన్ పొర సంరక్షణ కొరకు జరిగిన కిగాలి సదస్సు గురించి సరి అయినవి గుర్తించండి?**

a) 2016లో రువాండా దేశంలో జరిగింది.

b) 2015 నాటికి 85% హైడ్రో ఫ్లోరో కార్బన్ లను తగ్గించాలనేది ఈ ఒప్పందం లక్ష్యం

c) ఈ ఒప్పందం ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలు హైడ్రో ఫ్లోరో కార్బన్ల నిర్మూలనను 2022 నుండి ప్రారంభించింది?

(A) b, c (B) a, b, c

(C) a, b (D) only c

[Ans: c]

**వివరణ:** c – అభివృద్ధి చెందిన దేశాలు – 2019 నాటికీ ప్రారంభించాలి.
అభివృద్ధి చెందుతున్న దేశాలు – 2024 సం. నాటికీ చేపట్టాలి.
2050 నాటికీ పూర్తిగా నిర్మూలించాలి.

36) **019 ఫిబ్రవరి 18 న లారేస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్ ('Oscars of sports') అవార్డును నిర్వహిస్తున్న దేశం ఏది?**

(A) ఆస్ట్రేలియా (B) మొనాకో

(C) సౌత్ ఆఫ్రికా (D) జపాన్

[Ans: b]

**వివరణ:** మాజీ భారత క్రికెట్ జట్టు కెప్టెన్లు కపిల్ దేవ్, రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్ లారోస్ అకాడెమి సభ్యులు 2016కిగాను లారేస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డ్స్‌ను టెన్నిస్ ప్లేయర్లు నొవాక్ జకోవిచ్ ఉత్తమ క్రీడాకారుడిగా, సెరినా విలియమ్స్ ఉత్తమ క్రీడాకారిణిగా బెర్లిన్ నగరంలో అందుకున్నారు. సెరినా 2003, 2010, 2016లో, జకోవిచ్ 2012, 2015, 2016లో అవార్డును అందుకున్నారు.

37) **2018 నవంబర్ 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ లోని పేద రైతుల వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి కేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు, ప్రపంచ బ్యాంకు ఎన్ని మిలియన్ల రుణ ఒప్పందంపై సంతకం చేసింది?**

(A) $172.20 (B) $250.20

(C) $1200.20 (D) $125.20

[Ans: a]

**వివరణ:** ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయ ఉత్పాదకత, లాభదాయకత, పేద, అట్టడుగు రైతుల వాతావరణం మెరుగు పరచడానికి, 2018 నవంబర్ 7 న, సెంట్రల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు, ప్రపంచ బ్యాంక్ రుణ ఒప్పందంపై 172.20 మిలియన్ డాలర్లకు సంతకాలు చేశాయి.

38. **అమెరికా సమాఖ్య మరియు భారత సమాఖ్యకు సంబంధించి ఈ క్రింది వానిలో సరికానిది ఏది/ఏవి?**

**1) అమెరికా వలె, భారతదేశం కూడా ఏక పౌరసత్వాన్ని ప్రసాదిస్తుంది.**

2) అమెరికా వలె, భారతదేశం కూడా బలమైన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

www.vyoma.net

3) అమెరికాలో వికేంద్రీకృత న్యాయ వ్యవస్థ అమలులో కలదు.

4) అమెరికా వలె, భారతదేశం బలమైన రాష్ట్రాలను ఏర్పాటు చేసింది.

**(A)** 1 only **(B)** 1, 2 only

**(C)** 1, 2, 4 only **(D)** All are correct

**[Ans: c]**

**వివరణ:** 1 – అమెరికా ద్వంద్వ పౌరసత్వాన్ని ప్రసాదించింది. భారత్ ఏక పౌరసత్వాన్ని ప్రసాదిస్తుంది.

2- అమెరికా బలమైన రాష్ట్రాలను ఏర్పాటు చేసింది. కాని భారతదేశం బలమైన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.

**39. భూమి మీద ముడత పర్వతాలు ఎలా ఏర్పడతాయి?**

(A) ఖండ పళ్ళెం, సముద్ర పళ్ళెం ఒకదానికి ఒకటి దగ్గరగా జరిగి, ఖండ పళ్ళెం క్రిందికి సముద్ర పళ్ళెంలోకి వెళ్ళడం ద్వారా

(B) రెండు సముద్ర పళ్ళాలు ఖండ పళ్లెంలోకి చొచ్చుకుపోవడం ద్వారా

(C) రెండు ఖండ పళ్ళాలు ఒకదానికి ఒకటి దూరంగా జరిగినపుడు

(D) రెండు ఖండ పళ్ళాలు ఒకదానికి ఒకటి ఒకటి ఎదురుగా వచ్చినపుడు పళ్ళెం వంగకుండా ఉన్నపుడు.

[Ans: d]

వివరణ: ఉదాహరణకు : హిమాలయాలు

యూరేషియా అనే ఖండ పళ్ళెంలో ఐరోపా, ఆసియా ఖండాలు ఉన్నాయి. దీనిని ఆనుకొని దక్షిణంగా ఇండియా-ఆస్ట్రేలియా పళ్ళెం ఉంది. ఈ ఇండియా-ఆస్ట్రేలియా పళ్ళెం యురేషియా పళ్ళెంలోనికి చొచ్చుకు వస్తుంది. యురేషియా పళ్ళెం చాలా గట్టిగా ఉంది. ఇండియా- ఆస్ట్రేలియా పళ్ళెం కూడా గట్టిగానే ఉంది. ఇది మరింత బలంగా యురేషియా పళ్ళెంలోకి నెమ్మదిగా చొచ్చుకొని రావడం వల్ల హిమాలయాలోనే మడత పర్వతాలు ఏర్పడ్డాయి

www.vyoma.net

**40) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్- 2019 కి సంబంధించి సరైనవి గుర్తించండి?**

1) గ్రామాల పరిశుభ్రతలో ఏపీకి 30 ర్యాంకులు దక్కాయి

2) ఈ జాబితాలో విజయవాడ 23, విశాఖపట్నం 12వ ర్యాంకులు కైవసం చేసుకున్నాయి.

3)తిరుపతి జాతీయస్థాయిలో 8వ ర్యాంకు సాధించి తెలుగు రాష్ట్రాల నుంచి టాప్ 10లో నిలిచింది

a) 2,3 b) 1,3

c) 1,2,3 d) 3 మాత్రమే

.[Ans: d]

**వివరణ:** పట్టణాల పరిశుభ్రతలో ఏపీకి 30 ర్యాంకులు దక్కాయి.

ఇదే జాబితాలో విజయవాడ 12, విశాఖపట్నం 23వ ర్యాంకులు కైవసం చేసుకున్నాయి.

**41. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్( BARC ) గురించి సరిఅయినవి గుర్తించండి**

a) ఇటీవల అజిత్ కుమార్ మహంతి ( BARC ) డైరెక్టర్ గా నియమితులయ్యారు

b) BARC ప్రధాన కార్యాలయం పూణే, మహారాష్ట్ర లో కలదు

c) BARC 1954 లో కేంద్రప్రభుత్వం న్యూక్లియర్ రియాక్టర్ల పరిశోధన అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసింది.

(A) a,c (B) b,c

(C) Only C (D) a,b,c

[Ans: a]

వివరణ: ప్రధానకార్యాలయం ట్రాంబే ముంబై, మహారాష్ట్ర లో జనవరి 3, 1954 లో ఏర్పాటు చేసారు

Founder – Homi . j .bhabha మొదట్లో atomic energy, establishment, trombay గా ఉండింది

**42. ఈ క్రింది వానిలో సరికాని ప్రవచనము.....**

(A) ఢిల్లీ సుల్తాన్ కాలంలో స్థానిక ప్రభుత్వ నియంత్రణ ఏర్పడినది

(B) షేర్‌షా కాలంలో ప్రాంతీయ పరిపాలనపై దృష్టి కేంద్రీ కరించడం జరిగింది.

(C) ఢిల్లీ సుల్తాన్ కాలంలో గ్రామ పంచాయితీలు పట్టణ స్థానిక ప్రభుత్వాల పరిధిలో వుండేవి.

(D) మొగలుల కాలంలో గ్రామ పరిపాలన వ్యవస్థ విచ్ఛిన్నమైనదిగా చెప్పవచ్చు

.[Ans: c]

**వివరణ:** వీరి కాలంలో స్థానిక ప్రభుత్వ నియంత్రణ ఏర్పడిందని ఆ వ్యవస్థను పరిశీలిస్తే తెలుస్తుంది. ఢిల్లీ సుల్తాను కాలంలో గ్రామ పంచాయి తీలు వుండేవి. షేర్‌షా కాలంలో ప్రాంతీయ పరిపాలన పై దృష్టి కేంద్రీకరించడం జరిగింది. మొగలాయి కాలంలో గ్రామస్వపరిపాలన వ్యవస్థ విచ్ఛిన్నమైనదని చెప్పవచ్చు.

**43.. 1864 లో లార్సెన్ స్థానిక ప్రభుత్వ ప్రతిపాదనలను రూపొందించారు. దీనిద్వారా...........**

ఎ) పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీలకు అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకొనే స్వేచ్ఛను ప్రసాదించారు.

బి) రాష్ట్రాలు స్థానిక సంస్థ అభివృద్ధికి ప్రత్యేకమైన చట్టాలు చేసాయి.

సి) కలెక్టర్ అను పదవిని ప్రవేశపెట్టారు.

డి) తాలుకా బోర్డును ఏర్పాటు చేసారు.

పై వానిలో సరైన ప్రవచనము /లు ........

(A) కేవలం ఎ & బి (B) కేవలం బి & సి

(C) కేవలం ఎ,బి & సి (D) ఎ,బి,సి & డి

.[Ans: a]

**వివరణ:** 1864 లో లారెన్స్ రూపొందించిన స్థానిక ప్రభుత్వ ప్రతిపాదన పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీలకు అవసరమయిన ఆదాయాన్ని సమకూర్చుకొనటంలో స్వేచ్ఛను ప్రసాదించడమే కాకుండా, రాష్ట్రాల స్థానిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేకమైన చట్టాలు చేసాయి.

కలెక్టర్ అను పదవిని 1772 వారెన్ హేస్టింగ్ లోనే ప్రవేశపెట్టారు. తాలుకా బోర్డును రిప్పన్ తీర్మానం ద్వారా ప్రవేశపెట్టడం జరిగింది.

**44) సునందిని పథకం కు సంబంధించి సరికానివి గుర్తించండి?**

a) "నవ్యంధ్ర ప్రదేశ్" లో 2015 లో ప్రారంభించారు.

b) పల ఉత్పత్తి పెంచడం ప్రధాన ఉద్దేశం.

www.vyoma.net

c) ముఖ్యంగా ఆవులకు ప్రాధాన్యత కల్పిస్తుంది.

d) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన లో భాగంగా దీనిని అమలు చేస్తున్నారు.

(A) a, b, c (B) a, b, c, d

(C) b, c, d (D) b, d

[Ans: d]

**వివరణ:** a) ఉమ్మడి AP లో 2013/14

c) లేగదూడలకు ప్రాధాన్యత కల్పిస్తుంది.

45) **మీరా భాయ్ చాను కి సంబంధించి సరికానివి గుర్తింపుము?**

**a) 2018 కామన్వెల్త్ క్రీడలో రజతం సాధించింది.**

b) 50 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఈ ఘనత సారించింది.

c) 2018 రాజీవ్ ఖేల్ రత్న అవార్డు కు ఎంపికైంది.

(A) a, b (B) b, c

(C) a, b, c (D) a, c

[Ans: a]

**వివరణ:** a) బంగారు పథకాన్ని 2018 కామన్ వెల్త్ క్రీడల్లో సాధించింది

b) 48 kg వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఈ ఘనత సాధించింది.

46) **అంతరాష్ట్ర మండలి నిర్వహణ లకు సంబంధించి సరికానివి?**

a) దానిని సర్కారియా కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేశారు.

b) రాజ్యాంగంలో నిబంధన 262 ప్రకారం ఏర్పాటు చేయబడింది.

c) దాని స్థాయి సంఘానికి ప్రధానమంత్రి అధ్యక్షులుగా ఉంటారు

(A) a, b (B) a, b, c

(C) b, c (D) a, c

[Ans: c]

**వివరణ:** b) 263 ప్రకారణ ప్రకారం అంతరాష్ట్రమండలి ఏర్పాటుచేయబడింది

c) హోంమంత్రి అంతరాష్ట్రమండలి కి అధ్యక్షులుగా ఉంటారు

47) **క్రింది వానిలో "పంచాయతీ విస్తరణ చట్టం (PESA ACT)" కు సంబంధించి సరైనవి?**

a) షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగల యొక్క సాంప్రదాయాలు, ఆచారాలు పరిరక్షణ కు ఉదేశించబడింది.

b) 6వ షెడ్యూలు లో పేర్కొన్న ప్రాంతాల కు పంచాయతీ వ్యవస్థ ను వర్తింపచేయడం కోసం చేయబడింది.

c) దిలీప్ సింగ్ బురియ కమిటీ దీనిని రూపొందించింది.

(A) a, b (B) a, b, c

(C) b only (D) c only

[Ans: d]

**వివరణ:** a – షెడ్యూలు తెగల యొక్క సంప్రదాయాలు ఆచారాలు పరిరక్షణకు ఉద్దేశించబడింది

b – 5వ షెడ్యూలు లో ప్రాంతాల కు పంచాయతీ వ్యవస్థను వర్తింపచేయడం

www.vyoma.net

48) **ఈ క్రింది వాటిలో సరి అయినవి గుర్తించండి?**

a) ఇటీవల భారత రైల్వే సంస్థ ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను (Single use plastic items) నిషేధించింది.

b) 120 రైల్వే స్టేషన్ లో ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్ ను నిషేధించారు.

(A) a మాత్రమే (B) b మాత్రమే

(C) a, b (D) a, b రెండూ తప్పు

[Ans: c]

**వివరణ:** a – ఇటీవల ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా. Single use Plastic items లేదా disposable items ని నిషేధించింది. Straws, plastic cutlery, plastic plates etc.

b – 129 ఎయిర్ పోర్ట్ లలో ఈ నిషేధాన్ని అమలు చేశారు.

49) **నీతిఆయోగ్ విడుదల చేసిన "సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు" సూచి కి సంబంధించి సరైనవి గుర్తించండి?**

a) వివిధ ప్రమాణాలతో సాధించిన మార్కులు ఆధారంగా రాష్ట్రాలను 5 కేటగిరీలుగా విభజించారు

b) అచీవర్ కేటగిరిలో 3 రాష్ట్రాలు మాత్రమే స్థానం పొందాయి

c) ఈ సూచీలో ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో నిల్చింది

(A) a only (B) a, b

(C) c only (D) a, b, c

[Ans: c]

**వివరణ:** a – 4 కేటగిరి లు (అచీవర్, ఫ్రంట్ రన్నర్, పెర్ఫార్మన్స్, యాస్పిరెంట్)

b – అచీవర్ కేటగిరిలో లో ఏ రాష్ట్రం చేరలేదు.

50) **క్రింది వానిలో "ఇందిరా క్రాంతి పథకం" కు సంబంధించి సరైనవి?**

a) రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన సమగ్ర పథకం

b) గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) ఆధ్వర్యంలో దీనిని అమలు చేస్తున్నారు.

c) దీనిలో భాగంగానే మహిళ కోసం "పావలావడ్డీ" పథకాన్ని ప్రారంభించారు.

(A) a, b (B) a, b, c

(C) b, c (D) a, c

[Ans: c]

**వివరణ:** a – రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన సమగ్ర పథకం

www.vyoma.net

# APPSC Group 1,2,3 Exam Schedule

APPSC Group 1 Schedule

APPSC Group 2 Schedule

APPSC Group 3  Schedule

AP Budget & Economic Survey 2019 (